క్లుప్తంగా

రజకులకు పెన్షన్ ఇవ్వాలి

జనగామ: రాష్ట్రంలో 50 ఏళ్లు నిండిన రజక వృత్తి దారులకు పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడు జి.రాజు డిమాండ్ చేశారు. పట్టణంలోని వైష్ణవి గార్డెన్‌లో ఆదివారం రాష్ట్ర 3వ మహాసభల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘ ప్రతినిధులు రాజుతో పాటు నరేష్, మధర్, సుభద్ర, బాలకృష్ణల ఆధ్వర్యంలో 12 తీర్మానాలు ప్రవేశపెట్టారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ కులగణన చేపట్టాలని కోరారు.

ఎన్నిక



రఘునాథపల్లి: మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన ఎదునూరి గట్టేశం రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ముగిసిన రాష్ట్ర రజక వృత్తిదారుల మహాసభలో గట్టేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భం మాట్లాడుతూ అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రజకుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

'మన ఊరు-మన బడి'తో పాఠశాలల అభివృద్ధి

జఫర్‌గఢ్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి ద్వారా పాఠశాలలు సమగ్ర అభివృద్ధి సాధిస్తాయని ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్ అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా మండలంలోని కూనూర్, జఫర్‌గఢ్ పాఠశాలలో మంజూరైన 32 లక్షల పాఠశాలల అభివృద్ధి పనులను వారు అదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శిరబోయిన సంధ్య శ్రీనివాస్ నోడల్ అఫిసర్ ఎండి పర్వేజ్, కాంప్లెక్స్ హెచ్‌ఎం చాడ గణేష్‌రెడ్డి, ఏఈ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నివాళి

దేవరుప్పుల: మండలంలోని కడవెండికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మాసంపెల్లి ఎల్లాజీ (68) గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం ఆయన మృతదేహానికి పార్టీ శ్రేణులు పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల నాయకుడు బస్వ మల్లేషమ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలంలో క్రియాశీల పాత్ర పోషించిన ఎల్లాజీ నిత్యం రైతుల భూసమస్యల పరిష్కారం కోసం పాటుపడేవాడని, పార్టీకి తీరని లోటన్నారు.

రేపు ఆత్మీయ సమ్మేళనం

కొడకండ్ల: ఈనెల 2న ఏడునూతుల, రంగాపురం, నర్సింగాపురం, రేగుల, రేగులతండల బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ తెలపారు. ఆదివారం ఈ సమావేశ నిర్వహణ కోసం నర్సింగాపురం-ఏడునూతుల శివారులోని స్థలాన్ని పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. యూత్ మండల అధ్యక్షుడు సతీష్‌గౌడ్, సర్పంచ్ సైదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: వేసవికాలంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత బాక్సింగ్, అథ్లెటిక్ శిక్షణ శిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలని ఘన్‌పూర్ సీఐ రాఘవేందర్ అన్నారు. ఘన్‌పూర్ జెడ్పీఎస్‌ఎస్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత బాక్సింగ్, అథ్లెటిక్ శిక్షణ శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐ మాట్లాడారు. పీఈటీలు ప్రవీన్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, రాజు, కోచ్ రాజు పాల్గొన్నారు.

స్వచ్ఛత కోసమే సీసీరోడ్ల నిర్మాణం

చిల్పూరు: గ్రామంలో స్వచ్ఛత కోసం వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులని సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి అన్నారు. మండలంలోని శ్రీపతిపల్లిలో ఆదివారం 4వ వార్డులో సీసీ రోడ్డు పనులను వార్డు సభ్యురాలు స్వప్నతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనూరాధకృష్ణమూర్తి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రంగు హరీష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

జనగామ రూరల్: పట్టణ కేంద్రంలోని మూలబావి సమీపంలో జక్కు ఉపేందర్ అనే రైతులకు చెందిన పాడి గేదె ఆదివారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. ఈదురు గాలికి విద్యుత్ తీగలు తెగి కింద పడడంతో మేత కోసం వెళ్లిన గేదెకు తాగడంతో అక్కడిక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ.లక్ష ఉంటుందని బాధిత రైతు విలపించాడు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకొన్నాడు.

వావిలాలలో..

పాలకుర్తి: మండలంలోని వావిలాలకు చెందిన రైతు అనపర్తి వెంకన్నకు చెందిన పశువు విద్యుదాఘాతంతో ఆదివారం మృతి చెందింది. వెంకన్న రోజుమాదిరిగా పశువును తన పొలంలో మేపుతుండగా ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్‌వైర్‌కు విద్యుత్‌సరఫా కావడంతో మృతి చెందినట్లు చెప్పాడు. పశువు విలువ రూ.10 వేలకు పైగా ఉంటుందని ఆయన తెలిపారు.

కొనసాగుతున్న జేపీఎస్‌ల సమ్మె



బచ్చన్నపేట: అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

బచ్చన్నపేట: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల(జేపీఎస్) న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. సమ్మె ఆదివారానికి మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు ప్రశాంత్ ఆచార్య మాట్లాడుతూ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించబోమని అన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి అందించారు. ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, కోశాధికారి సతీష్‌రెడ్డి, కార్యదర్శులు కర్ణాకర్, రాజశేఖర్, రేవతి. కవిత, రుబీనా, నరేష్, మధు, రమేష్, ఉపేందర్, వెంకటేష్, శ్రీనివాస్‌చారి, భరత్, భాను, చందర్ పాల్గొన్నారు.

తరిగొప్పుల: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని కోరుతూ జేపీఎస్, ఓపీఎస్‌లు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె 3వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు వారు ఆదివారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు భూక్య రాజేందర్, మమత, అమనంటి మహేందర్, నవనీత, హరిత, రాజు, కృష్ణ, రాజశేఖర్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, జఫర్‌గఢ్ మండలాలకు చెందిన కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె మూడోరోజుకు చేరింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. మండలాల అధ్యక్షులు లకావత్ సంతోష్, కుందూరు శ్రీరంగారెడ్డి, తాళ్లపెల్లి రాజు, ఘన్‌పూర్ మండల కన్వీనర్ చిదురాల వేణు, శేఖర్, ప్రశాంత్, సురేందర్, రాంబాబు, జేసుమణి, శారద, భవాని, అనురాధ పాల్గొన్నారు.

ప్రజా క్షేమమే పీఎం ధ్యేయం



మన్‌కీ బాత్ వీక్షిస్తున్న నాయకులు, కార్యకర్తలు

బచ్చన్నపేట: దేశ ప్రజల సంక్షేమమే ప్రధాని నరేంద్రమోదీ ధ్యేయమని బీజేపీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బళ్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోకి కట్కూర్‌లో కార్యకర్తలతో కలిసి మన్‌కీ బాత్ 100వ కార్యక్రమంలో పాల్గొని పీఎం సందేశాన్ని టీవీల్లో వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాల అభివృద్ధికి పీఎం అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర నిధులతో రాష్ట్రాలను అభివృద్ధి చేస్తూ సీఎంలే ఆ నిధులను ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. కేంద్రం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకూ కార్యకర్తలు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామ మహిళా అధ్యక్షురాలు ఎనుగుల రూప, బూత్ అధ్యక్షులు కుదునూరి పాండు, గుడ్ల మల్లయ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మన్ కీ బాత్ వీక్షణ

తరిగొప్పుల: భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగించిన మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌ను వీక్షించారు. పబ్బోజు రాం బ్రహ్మాచారి. ఏడెల్లి రాంనర్సింహారెడ్డి, ఎర్రవెల్లి ప్రతాప్, కొన్నె రాజు, అంకం ఆంజనేయులు, వెంకటేష్, కిష్టయ్య పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలకనుగుణంగా మోదీ పాలన

కొడకండ్ల: సామాన్య ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోదీ పరిపాలన చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథకంలో పయనింపజేస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలు వీక్షించే చూశారు. ఉపేందర్, కోటేశ్వర్ రావు, నారాయణ, శ్రీనివాస్, సృజన్, రమేష్, సాయిదుర్గ, దేవేందర్, సమ్మయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

భక్తిప్రపత్తులతో శాంతి సమాజం



దేవరుప్పుల: భక్తి ప్రపత్తులతో నిర్వహించే ఆధ్యాత్మిక చింతనతో శాంతి సమాజం తయారవుతుందని బబ్బూరి నాగరాజు అన్నారు. ఆదివారం నల్లకుంటతండాలో శ్రీ దుర్గామాత ఆలయ మరమ్మతు పనులకు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ సహకారంతో రూ.50 వేల విరాళాన్ని ఆయన నిర్వాహకులకు అందించారు. సర్పంచ్ బానోత్ రాజన్న, రైతుబంధు కోఆర్డినేటర్ పెద్దారెడ్డి, కారుపోతుల శ్రీనివాస్, నాయకపు శ్రీనివాస్, వెంకటయ్య, సురేష్ నాయక్, భాస్కర్, సంతోష్, సీతారాం పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చిల్పూరు: కృష్ణాజీగూడెం శివాలయ అర్చకుడు కటకం లచ్చయ్యకు రాష్ట్ర అర్చక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్, వేయిస్తంభాల ఆలయ అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆదివారం రూ. 6 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఉపేంద్రశర్మ అతని ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని సొంత డబ్బుల నుంచి ప్రతీ నెల రూ.3 వేలు ఇస్తానన్న వాగ్దానంలో భాగంగా ఆదివారం రూ. 6 వేలు అందజేశారు. ఎంపీటీసీ నర్సింహులు, ఉప సర్పంచ్ రవి, దుర్గమ్మ ఆలయ చైర్మన్ వెంకటయ్య, రాజయ్య, రాజయ్య, వెంకట్ ఉన్నారు.

బాల్యస్నేహితుల..

దేవరుప్పుల: కడవెండికి చెందిన చెన్నూరు కొండయ్య మృతి చెందాడు. కాగా, పేదరికంలో మగ్గుతున్న ఆ కుటుంబానికి బాల్యమిత్రు (2001-02బ్యాచ్)లు రూ.26 వేల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటారు. మిత్రులు రచ్చ వెంకటేశ్వర్లు, ఇంగె బాలాజీ, నీలసర్ప భాస్కర్, భవాని, హసీనా బేగం, ఎర్రం రెడ్డి కీర్తి,దొడ్డి శ్రీను, పెద్ది కుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రేపటినుంచి గ్రామ దేవతల ఉత్సవాలు



విజయ దుర్గాదేవి ఆలయం

రఘునాథపల్లి: రేపటినుంచి 11వ తేదీ వరకు 10 రోజులపాటు రఘునాథపల్లిలో వైభవంగా గ్రామ దేవతల ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రఘునాథపల్లి సర్పంచ్ పోకల శివకుమార్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దాదాపు రూ. 30 లక్షల సొంత నిధులతో విజయదుర్గమ్మ ఆలయం నిర్మించి మాట నిలబెట్టుకున్నారు. అలాగే నేషనల్ హైవే విస్తరణలో ఎల్లమ్మ గుడి కోల్పోగా వచ్చిన ప్రభుత్వ పరిహారంతో నూతనంగా ఎల్లమ్మ, ముత్యాలమ్మ ఆలయాల నిర్మాణాలు పూర్తి చేశారు. బస్టాండ్ సమీపంలో నిర్మించిన విజయ దుర్గమ్మ ఆలయం భారీ హంగులతో నిర్మించారు. పంచాయతీ నిధులతో ఆలయం చుట్టూ సీసీ రోడ్లు వేశారు. ప్రధాన రహదారులతో పాటు వీధుల్లో రంగు రంగుల విద్యుత్ తోరణాలు ఏర్పాటు చేశారు.

విగ్రహాల ప్రతిష్ఠాపనకు ఆలయాలు ముస్తాబు

అత్యంత వైభవంగా నిర్వహించే దేవతల ప్రతిష్ఠాపనకు ఆలయాలు ముస్తాబు చేశారు. ఈనెల 2న ప్రారంభమయ్యే ఉత్సవాలు వివిధ పూజా కార్యక్రమాల అనంతరం 11న ముగుస్తాయి.

ఏర్పాట్లు పూర్తి చేశాం



ఈనెల 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే గ్రామ దేవతల ఉత్సవాలను నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. వేసవి కాలం కావడంతో షామియానాలు వేశాం. ఉత్సవాల విజయవంతానికి గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలి.

\- పోకల శివకుమార్, సర్పంచ్

డీసీసీబీ బ్రాంచ్ మంజూరుపై హర్షం



మాట్లాడుతున్న ప్యాక్స్ డైరెక్టర్లు

తరిగొప్పుల: తరిగొప్పుల మండలానికి డీసీసీబీ నూతన బ్రాంచ్ మంజూరైనట్లు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ప్రకటించిన నేపథ్యంలో ప్యాక్స్ డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్యాక్స్ డైరెక్టర్లు మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులు సహకార కేంద్రం బ్యాంకులో రుణాల కోసం నర్మెట మండలకేంద్రంలోని బ్యాంకు పరుగులు తీయాల్సి వస్తుందని, దీనిని గమనించిన పీఏసీఎస్ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, మాజీ చైర్మన్(డైరెక్టర్) అర్జుల సుధాకర్‌రెడ్డి రైతుల సమస్యను డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు దృష్టికి తీసుకువెళ్లారన్నారు. దీంతో తరిగొప్పులకు నూతన బ్రాంచ్ మంజూరు చేశారని తెలిపారు. రాబోయే జూన్ లోగా బ్యాంకు సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. మండల రైతుల, ప్యాక్స్ డైరెక్టర్ల పక్షాన డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్యాక్స్ డైరెక్టర్లు పాండ్యాల రమేష్, సుంకరి రాజయ్య, నాగపూరి కిషన్‌గౌడ్, కాత పద్మ పాల్గొన్నారు.

దుర్గామాతకు పూజలు



దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే రాజయ్య

లింగాలఘణపురం: జీడికల్‌లో దుర్గమ్మ పండుగ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే రాజయ్య దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శనివారం దుర్గామాతకు బోనాలతో నైవేద్యం సమర్పించిన భక్తులు ఆదివారం వనభోజనాలకు వెళ్లారు. కుటుంబ సభ్యులతో బంధు సమేతంగా వనభోజనాలకు వెళ్లారు. ఎమ్మెల్యే రాజయ్యతో పాటు వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్, సర్పంచ్ పరకాల రాజు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసు, నాయకులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట మండలంలో..

బచ్చన్నపేట: మండలంలోని వంగ సుదర్శన్‌రెడ్డి నగర్, పడమటికేశ్వాపూర్ గ్రామాల్లో దుర్గామాత ఆలయంలో నాయకులు ఘనంగా పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి అమ్మవార్లుకు బోనాలు చేసి మహిళలు రాత్రిళ్లు ఆలయం వద్దే ఉన్నారు. బైండ్ల వారు అమ్మవారి కథాపురాణం చెప్పి రేణుకా ఎల్లమ్మ కల్యాణాన్ని నిర్వహించారు. అలాగే ఆదివారం ఉదయం ఆలయం వద్ద జంతు బలులను ఇచ్చి వ్యవసాయ బావుల వద్దకు వన భోజనాలకు వెళ్లారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు చోటుచేసుకోకుండా ఎస్సై నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. గ్రామ సర్పంచ్‌లు స్వామి, రమేష్, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి ర మణారెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, ఎంపీటీసీ చల్ల సక్కుభాయి, మండల అధ్యక్షులు బొడిగం చెంద్రారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న సతీష్‌గౌడ్

కొడకండ్ల: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను యువత, సోషల్‌మీడియా విభాగం విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్ కోరారు. ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన యూత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావు ఎనలేని అభివృద్ధి కార్యక్రమాలతో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని, ఇదే తరహాలో యువత, సోషల్‌మీడియా విభాగాలు కూడా సైనికుల్లా పనిచేస్తూ మండలంలో బీఆర్‌ఎస్‌ను తిరుగులేని శక్తిగా మార్చాలని కోరారు. 2న పాలకుర్తిలో నిర్వహించే యువజన, సోషల్‌మీడియా నియోజకవర్గ సమావేశానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. మండల సోషల్‌మీడియా అధ్యక్షుడు అశోక్, సందీప్, రాజు, హరీష్, యాకన్న, ప్రబుదాస్, సతీష్, శోభన్, మధు, ఉదయ్, యాకేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ



బచ్చన్నపేట: విగ్రహాలకు పూజ చేస్తున్న అర్చకులు



జఫర్‌గఢ్: ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న భక్తులు, గ్రామస్తులు

బచ్చన్నపేట: బండనాగారంలో శాలివాహన సంఘం నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఎల్లమ్మ విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్ఠించినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇజ్జగిరి రాములు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడారు. అలాగే యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించి ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించామన్నారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి పునఃప్రతిష్ఠ

చిల్పూరు: మండలంలోని లింగంపల్లిలో ఆదివారం అర్చకుల వేద మంత్రాల నడుమ వైభవంగా బొడ్రాయి పునఃప్రతిష్ఠ వేడుకలను ఉత్సవ కమిటీ చైర్మన్ గంగుల సంపత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలను జూన్ 7, 8, 9న నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్పంచ్ రవీందర్, ఎంపీటీసీ రవీందర్, ఉప సర్పంచ్ కంకటి రాజన్న , చంద్రమౌళి పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి విగ్రహప్రతిష్ఠాపన

జఫర్‌గఢ్: వడ్డెగూడెంలో అభయాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠాపనను ఆదివారం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు ఉన్నారు.

వాసవీమాత జయంతి వేడుకలు



కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీ మాత జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం ట్రస్ట్ చైర్మన్ లగిశెట్టి భిక్షపతి బాలమణి ఆధ్వర్యంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు చేశారు. ఆర్యవైశ్య కమిటీ మహిళా సభ్యులు అమ్మవారి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణాల మధ్య యజ్ఞ నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యంలో పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా కోడూర్ మహిళా భజన బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు మహాన్నదానం నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షుడు కూరెళ్ల ఉపేందర్, శ్రీరామదాసు భజన మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఎం సిద్దేశ్వర్, శంకరయ్య, రవి, నాగరాజు, వీరయ్య, లింగయ్య పాల్గొన్నారు.

పంచగుళ్లలో..

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పంచగుళ్లలో ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ, ఆలయ ఈఓ బి.లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకుడు గంగు రఘువర్మ, ఆర్య వైశ్య సంఘం నాయకులు సదానందం, జగదీష్, బజ్జూరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి



తరిగొప్పుల: నిరసన తెలుపుతున్న నాయకులు

బచ్చన్నపేట/పాలకుర్తి/తరిగొప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్: దళితబంధు పథకంలో చేతి వాటం చూపించిన అవినీతి ఎమ్మెల్యేలను వెంటనే సస్పెండ్ చేయాలని ఆదివారం పలు మండల కేంద్రాల్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు ఇచ్చారు. బచ్చన్నపేటలో చేపట్టిన నిరసనలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ సీఎం అవినీతి ఎమ్మెల్యేల చిట్టా ఉందని కేవలం హెచ్చరించి వదిలి వేయకుండా వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేల చిట్టా బయట పెట్టే వరకు ఈ నెల 2 నుంచి 9వరకు అన్ని నియోజకవర్గాల్లో నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. నల్ల అంజయ్య, కర్రె యాదగిరి, అంజయ్య, రాజయ్య, నర్సయ్య పాల్గొన్నారు. పాలకుర్తి మండలం చెన్నూరులో జరిగిన నిరసనలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎడవెల్లి సోమశేఖర్, చెరిపెల్లి యాదగిరిస్వామి పాల్గొని మాట్లాడారు. జలగం నరేష్, బన్నెపాక సోమన్న, బన్నెపాక ఐలయ్య, యాదగిరి, లచ్చయ్య పాల్గొన్నారు. కాగా, తరిగొప్పులలో చేపట్టిన నిరసనలో ఎమ్మెస్పీ నర్మెట మండల ఇన్‌చార్జ్ గద్దల కిషోర్ మాట్లాడుతూ దళితబంధులో అవినీతి పాల్పడిన ఎమ్మెల్యేల జాబితాను ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి రాష్ట్ర గవర్నర్ తెప్పించుకోవాలని కోరారు. చుంచు రాజు, అంబేద్కర్, సునీల్, ప్రతాప్, రాములు పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో చేపట్టిన నిరసనలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ ఇసాక్ మాట్లాడుతూ దళితబంధు ఎమ్మెల్యేల అవినీతిపై సీఎం చర్య తీసుకుని వారి చిట్టాను బయటపెట్టాలన్నారు. ఏలియా, శ్రీధర్, ఎల్లయ్య, నాగరాజు, శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు. నష్కల్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద అరూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ప్రభాకర్, మల్లయ్య, అనిల్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్‌పై హర్షం

కొడకండ్ల/దేవరుప్పుల: రాష్ట్ర సచివాలయ నూతన భవనం ప్రారంభోత్సవం సందర్భంగా కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యూలరైజ్ ఫైల్‌పై సీఎం కేసీఆర్ తొలి సంతకం చేయడం పట్ల కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మాలి అశోక్ , 475 కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.భాస్కర్ ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు. చాలీ చాలని వేతనాలతో పని చేస్తున్న తమ కుటుంబా ల్లో ఆనందాన్ని నింపాడని, ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి పాటుపడుతూ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

దేవరుప్పుల: ఆధునిక సాంకేతిక రంగాభివృద్ధి నేపథ్యంలో సెల్‌ఫోన్ వినియోగదారులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మునావత్ రమేష్‌నాయక్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని అంగడీ ఏరియాలో వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు సైబర్ సుర క్షిత-జాతీయ భద్రత అనే అంశంపై వ్యవసాయ కూలీలు, హమాలీలకు అవగాహన కల్పించారు.

హక్కుల సాధనకు పాటుపడుతా..

దేవరుప్పుల: ఉద్యమాల గడ్డ స్ఫూర్తితో కురుమల హక్కుల సాధన కోసం పాటుపడుతానని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగె నరసింహ కురుమ అన్నారు. ఆదివారం మండలంలోని స్వగ్రామమైన చిన్నమడూరుకు తొలిసారి వచ్చిన ఆయనను చిన్నమడూరు బీరప్ప కురుమ యూత్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ధాన్యం దోపిడీని అరికట్టాలి

పాలకుర్తి టౌన్: ధాన్యాం కొనుగోలు కేంద్రంలో రైతులు దోపిడికి గురవుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని గూడూరులో రైతులు రాస్తారోకో, ధర్నా నిర్వహించారు.

అక్రమ ఇంటి నిర్మాణం కూల్చివేత

పాలకుర్తి టౌన్: రోడ్డును అక్రమించుకొని అక్రమంగా నిర్మించిన ఇంటిని ఆదివారం గ్రామ పంచాయతీ సిబ్బంది కూల్చివేశారు. సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ జీపీ అనుమతి లేకుండా, రోడ్డును ఆక్రమించుకొని నిర్మాణం చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చేయూత

జనగామ రూరల్: వడ్లకొండకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త పిడుగు రాములు తల్లి ఎల్లమ్మ, అలాగే గుండె కర్ణాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి పరామర్శించారు. ఇరువురికి 50 కిలోల బియ్యం, రూ.3వేల నగదును అందజేశారు. ధర్మేంద్ర, నాగేష్, అనిల్ పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్ర స్వామికి అభిషేకం, పూజలు చేపట్టారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 2002-03 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకొన్నారు. అనంతరం తమ బ్యాచ్‌కు చెందిన కర్ణకంటి వాణిస్వరకీర్తన అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి తండ్రి శంకరయ్యకు రూ. 40 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాన్ని అందజేశారు. సమ్మేళనంలో అలుగు అశోక్, భోగం శ్రీనివాస్, శ్వేత, నాగపురి అనిత, సరిత తదితరులు పాల్గొన్నారు.